
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 22 | జూలై | 2026 | పేజీలు: 08


# తాగు నీటి కొరత తలెత్తొద్దు

**సమష్టిగా నిలబడి ఎల్-నినోను ఎదుర్కొందాం**

**రైతులు, ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**అన్ని శాఖలు మిషన్ మోడ్‌లో పనిచేయాలి**

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**రంగారెడ్డి, అక్షిత బ్యూరో :** ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని అసెంబ్లీ స్పీకర్ ..మిగతా 2లో



# సిరిసిల్ల చేనేతకు కొత్త డిజైన్ టచ్

**అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరలపై ప్రింటింగ్‌తో ఆకట్టుకున్న ఫ్యాషన్ విద్యార్థులు**

**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాత్రాజ్‌పల్లి ఫ్యాషన్ డిజైనర్ కాలేజీలో నాలుగో సంవత్సరం చదువుతున్న నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థులు చేనేత రంగానికి కొత్త ఊపునిచ్చే వినూత్న ప్రయోగం చేశారు. ముఖ్యంగా అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరలపై ఆధునిక మధుబని, తంజావూరు చేతిప్రింటింగ్ వర్క్ చేసి వాటికి ..మిగతా 2లో







# ఏళ్ల కల... నెరవేరిన వేళ

**ధర్మారెడ్డిపల్లి కాలువలో సాగునీటి విడుదల**

**125 కోట్లతో చేపట్టిన కాల్వ పనులు**

**ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ /అక్షిత న్యూస్:** భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వలిగొండ మండలంలోని సంగెం-ధర్మారెడ్డిపల్లి కాలువలో ప్రభుత్వ విప్ ఁ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు ..మిగతా 2లో

# పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో, కలెక్టర్ మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నిరంతరం మెరుగైన పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ ..మిగతా 2లో



## ఏళ్ల కల...నెరవేరిన వేళ



**మొదటి పేజీ తరువాయి...**

చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు రూ. 125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల్లోనే సగానికి పైగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని అందించే స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం వేగం తీసుకొచ్చి రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసి, రైతులకు శాశ్వతంగా సాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ పూర్తయిన అనంతరం వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువలో నీటి విడుదలతో ఈ ప్రాంత రైతుల చిరకాల నిరీక్షణకు తెరపడిందని, కాలువ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, ఇరిగేషన్ ఈఈ, డిఈ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



**మొదటి పేజీ తరువాయి...**

నిషేధం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ లు రవి బాబు, సుందర్ సింగ్, యాదయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల చేనేతకు కొత్త డిజైన్ టచ్

**మొదటి పేజీ తరువాయి...**



ప్రత్యేక ఆకర్షణ తెచ్చారు. సిరిసిల్ల కాటన్ చీరలు, పట్టు చీరలతో పాటు చిన్న పరిమాణంలో ఉండే అగ్గిపెట్టె చీరలపై ఈ ప్రింటింగ్ చేయడం ద్వారా యువతను ఆకట్టుకునే కొత్త డిజైన్‌ను రూపొందించినట్లు విద్యార్థులు తెలిపారు. సాంప్రదాయ చేనేతకు ఫ్యాషన్ డిజైన్ ట్రెండ్‌ను కలపడంతో మార్కెట్‌లో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సంధ్య, ప్రియాంక, లోకేశ్వరి, అంజలి అనే విద్యార్థులు సిరిసిల్లకు చెందిన హరిప్రసాద్ వద్ద ఈ చేతిప్రింట్ పనిని చేశారు. చీరల నాణ్యతను ఏమాత్రం తగ్గించకుండా, కళాత్మకతను పెంచే విధంగా చేసిన ఈ ప్రయోగం స్థానిక నేతన్నలకు కొత్త అవకాశాలు తెరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తాగు నీటి కొరత తలెత్తొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన ఎల్–నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, సంభావ్య వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, కంటింజెన్సీ ప్లాన్‌లను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, అవసరమైన విత్తనాల సరఫరా, తాగునీటి ఏర్పాట్లు, పశువులకు మేత, ఉపాధి హామీ పనులు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు వంటి అంశాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పెసర, కంది, జొన్న, రాగులు వంటి పంటలను ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను వెంటనే అందుబాటులో ఉంచాలని సూచించారు. పశువులకు పశుగ్రాసం కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా జల వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు తవ్వించడం, తాగునీటి బోర్లకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడం, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు, సమన్వయంతో వాటి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని స్పీకర్ పేర్కొన్నారు. ఎల్–నినో ప్రభావంతో ఏర్పడే అనావృష్టి పరిస్థితుల నుంచి ప్రజలను రక్షించడం జిల్లా యంత్రాంగం బాధ్యత అని, అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, పూల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో వరి సాగు అధికంగా ఉండటంతో, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు తగిన సూచనలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్లు సవ్యసాచి, వికాస్ రాజ్, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, శాసన మండలి సభ్యులు దయానంద్, జిల్లా అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, డీఆర్ఓ శారద, మున్సిపల్ చైర్మన్లు, ఆర్డీఓలు, వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, భూగర్భ జలాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతాయుత జర్నలిజమే

# ప్రజల విశ్వాసానికి పునాది

**వనపర్తి జిల్లా విలేకరుల పునశ్చరణ శిక్షణ ముగింపు**

**సమకాలీన జర్నలిజంపై నిపుణుల విలువైన సూచనలు**

**ధ్రువపత్రాలు అందజేసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** "మీ కలం కత్తి కంటే పదునైనది. సమాజానికి మేలు చేసే బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని అందించాలి. తెలంగాణ చరిత్రను వాస్తవాధారాలతో ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలి" అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నాంపల్లిలో నిర్వహించిన వనపర్తి జిల్లా విలేకరుల రెండ్రోజుల పునశ్చరణ శిక్షణా కార్యక్రమం సోమవారం ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మారుతున్న మీడియా పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకుని ప్రజలకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. శిక్షణలో సీనియర్ జర్నలిస్టు కె. శ్రీనివాస్ 'తెలంగాణ జర్నలిజం--గతం, వర్తమానం, భవిష్యత్తు' అంశంపై ప్రసంగిస్తూ డిజిటల్ యుగంలో జర్నలిస్టుల బాధ్యతలు, వృత్తి నైపుణ్యాల పెంపు అవసరాన్ని వివరించారు. ప్రముఖ పాత్రికేయుడు చిల్లా మల్లేశం వార్తా రచనలో శుద్ధమైన భాష, సరైన పదాల వినియోగం, భాషా ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించగా, సీనియర్ జర్నలిస్టు తోట భవానారాయణ గ్రామీణ సమస్యలను సమర్థవంతంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియా పాత్రను విశ్లేషించారు. మీడియా నిపుణుడు రవితేజ మానవ అక్రమ రవాణా, బాలల వెట్టి చాకిరి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై బాధ్యతాయుత వార్తా కథనాల అవసరాన్ని వివరించారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మీడియా చట్టాలు, నైతిక విలువలు, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ చట్టం--2023, వ్యవస్థపై అవగాహన కల్పించారు. వాస్తవ నిర్ధారణ చేసిన సమాచారాన్నే ప్రచురించాలని, ఫేక్ న్యూస్, సోషల్ మీడియా ప్రభావం, కృత్రిమ మేధస్సు ఏఐ వినియోగం వంటి అంశాల్లో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముగింపు కార్యక్రమంలో డా. జిల్లెల చిన్నారెడ్డి విలేకరులకు శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు. ఈ శిక్షణ వృత్తి నైపుణ్యాల పెంపునకు ఎంతో ఉపయోగపడిందని పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, డీపీఆర్వో సీతారాం నాయక్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు, సీనియర్ జర్నలిస్టులు, అధికారులు, వనపర్తి జిల్లా విలేకరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం..

### బోల్సా సర్పంచ్ చించోల సుదర్శన్ యాదవ్‌లి

### ఆరు నెలల్లోనే గ్రామాభివృద్ధికి వేగం

### తాగునీరు, రహదారులు, పాఠశాల, ఇంద్రమ్మ ఇళ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి





**లోకేశ్వరం అక్షిత ప్రతినిధి, జూలై 21:** నిజాయితీ, నమ్మకం, విశ్వాసం ఉన్న నాయకుడినే ప్రజలు ఆదరిస్తారు” అనే మాటకు నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోల్సా గ్రామపంచాయతీ సర్పంచ్ చించోల సుదర్శన్ యాదవ్ నిదర్శనంగా నిలుస్తున్నారు. గంగా భాయ్--కేశవ్ దంపతుల పెద్ద కుమారుడైన సుదర్శన్ యాదవ్ 2025 గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఘన విజయం సాధించారు. గ్రామంలో మొత్తం 1,160 మంది ఓటర్లు ఉండగా, 1,038 ఓట్లు పోలయ్యాయి. వీటిలో సుదర్శన్ యాదవ్‌కు 495 ఓట్లు లభించి, 195 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పదవీ బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే గ్రామాభివృద్ధికి వేగం తీసుకొచ్చారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేశారు. గత పాలకుల హయాంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ ప్రతి ఇంటికి తాగునీరు అందకపోవడంతో, గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.1 లక్ష వెచ్చించి మరమ్మతులు చేయించి ఇంటింటికీ తాగునీటి సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే గ్రామ ప్రధాన ద్వారం వద్ద ఉన్న బ్రిడ్జ్ వర్షపు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు సొంత నిధులతో రూ.1 లక్ష ఖర్చు చేసి కాలువ శుభ్రపరిచే పనులు చేపట్టారు. బోల్సా గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన వాదర్ఘురిలో రూ.13 లక్షల అభివృద్ధి పనులు చేపట్టగా, పలు వార్డుల్లో వర్షాకాలంలో బురద సమస్య నివారణకు రూ.1 లక్షతో గ్రావెల్ రోడ్లు వేయించారు. ఇంద్రమ్మ గృహ నిర్మాణ పథకం తొలి విడతలో 30 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేశారు. రెండో విడతలో మరో 30 ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా రూ.1.20 లక్షలతో రెండు బోర్‌వెల్లు తవ్వించారు. అదేవిధంగా రూ.10 లక్షల ఈజీఎస్ గ్రాంట్‌తో కొత్త వి ఓ భవనం మంజూరైనట్లు వెల్లడించారు. తన ఐదేళ్ల పదవీకాలం పూర్తికాకముందే ఉమ్రి నుంచి బోల్సా హనుమాన్ ఆలయం వరకు రహదారి నిర్మాణం చేపడతానని, బోల్సా సమీపంలో బస్సు నిలయం ఏర్పాటు కోసం కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

గ్రామాభివృద్ధిలో ఉపసర్పంచ్ సింధే రాందాస్ పటేల్ సహకారం విశేషమని సుదర్శన్ యాదవ్ పేర్కొన్నారు. వర్షాకాలంలో వ్యాధుల నివారణ కోసం అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతామని, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవోతో పాటు ఎంపీవో అమీర్ అలీ ఖాన్ జలసిరి పథకం కింద తాగునీటి సౌకర్యాలను పరిశీలించి, గ్రామంలో నీటి సరఫరా పరిస్థితిపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### మహబూబ్ నగర్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణం నందు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు సిబ్బంది మంగళవారం మాడిఫైడ్ సైలెన్సర్లపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణంలో మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించుకుని అధిక శబ్దంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపై చర్యలు చేపట్టారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

వీరందరినీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మోడిఫైడ్ సైలెన్సర్ల వల్ల శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఇటువంటి వాహనాలను నడిపేవారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో ఆరోగ్యవంతమైన జీవనం

### ఉదండాపురం గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్





**ఇటిక్యాల అక్షిత న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యమైన జీవితం అనుభవించవచ్చని ఉదండాపురం గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ అన్నారు. సోమవారం ఇటిక్యాల మండలం ఉదండపురం గ్రామంలోని సాతర్ల రోడ్డుకు ఇరువైపులా మొక్కల నాటే కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు మొక్కలను నాటి వాటిని సంరక్షించి ఉదండపురం గ్రామాన్ని ఆకుపచ్చ వనం(నందనవనం) లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ ప్రజలను కోరారు.

మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా,స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని మహేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కౌసల్య ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్, ఆఫ్ లైన్ సేవలు అందుబాటులో.. అలసత్వం వహిస్తే ఓటు గల్లంతే...

### సంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశానుసారం తుంగతుర్తి మండలం కేశవాపురం గ్రామంలో జాతీయ ఓటర్ సమగ్ర సర్వే సవరణ పై ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చే అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల చివరి వరకు ఎన్యుమరేషన్ ఫారములను బిఎల్ఓ లకు తప్పనిసరిగా సమర్థించవలసి ఉంటుందని. ఒకవేళ ఆఫ్ లైన్ లో వీలుకాని పక్షంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ అయిన ఓటర్. ఈసీఐ. గౌర్నమెంట్ వెబ్ సైట్ ద్వారా కూడా ఆన్లైన్ విధానంలో తమ ఎన్యుమరేషన్ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రాబోయే ఎన్నికల నాటికి ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించబడి. ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఓటర్లు తక్షణమే స్పందించి తమ ఓటును రక్షితంగా చేసుకోవాలని కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ గంటా బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గడ్డం ఉదయ్, పల్లెల లక్ష్మణ్, ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, నెమ్మాది స్రవంతి, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాథ చిన్నారికి అభయహస్తం: ఉచిత విద్యను ప్రకటించిన కాటారం ‘ఆదర్శ హైస్కూల్’



**అక్షిత బ్యూరో జయ శంకర్ భూపాలపల్లి (కాటారం):** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కష్టాలు ఏ చిన్నారి భవిష్యత్తుకూ ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో కాటారంలోని ఆదర్శ హైస్కూల్ యాజమాన్యం తమ ఉదారతను చాటుకుంది. తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన ఓ చిన్నారికి తమ పాఠశాలలో పూర్తిగా ఉచిత విద్యను అందించేందుకు ముందుకు వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచింది.

కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన అప్పాల రక్షిత చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు బాలరాజు, మీనాలను కోల్పోయి తన అక్కతో కలసి అనాథగా మారింది. ప్రస్తుతం రెండో తరగతి చదువుతున్న రక్షిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్థిక ఇబ్బందులతో రక్షిత చదువుకు అడ్డంకిగా మారకూడదనే లక్ష్యంతో తమ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించనున్నట్లు తెలిపారు,

విద్యే జీవితాన్ని మార్చే అద్భుతమైన శక్తి అని, సమాజంలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశంతోనే గత 36 ఏళ్లుగా ఎంతోమందికి ఉచిత విద్యను అందించామని,అందులో భాగంగానే రక్షిత బాధ్యతను కూడా స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. అనాథ చిన్నారికి అండగా నిలిచి ఉచిత విద్యను ప్రకటించిన ఆదర్శ హైస్కూల్ యాజమాన్యం నిర్ణయాన్ని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేశారు.

## ఇంచార్జీ మంత్రికి స్వాగతం పలికిన జిల్లా అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** హనుమకొండ ఐడీఓసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణపై ఉమ్మడి వరంగల్ జిల్లాల స్థాయి సమీక్ష సమావేశమునకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పూల మొక్క అందించి స్వాగతం పలికిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర సి.పి శ్వేత, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట మండలంలో 85 శాతం సర్ కార్యక్రమం

### క్షేత్రస్థాయిలో ఆయా పార్టీల నాయకులు పరిశీలన



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో సర్ కార్యక్రమం వేగవంతగా జరుగుతుంది. బియల్ఓలు, రెవిన్యూ అధికారులు సర్ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. వీరితో పాటు ఆయా ప్రధాన పార్టీల నాయకులు బూత్ ఏంజెంట్లు గా వ్యవరిస్తూ ప్రతి ఓటును పరిశీలించి నమోదు చేస్తున్నారు. కొత్తకోట మండలంలో ఇప్పటి వరకు 85 శాతం ఆన్లైన్ లో నమోదు జరిగింది. మొత్తం 53258 ఓట్లు ఉన్నాయి, అందులో 41581 మంది ఓటర్లను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు. డెత్, ఇతరాత్ర కారణాల వల్ల 3666 మంది ఓటర్లను తొలగించారు. ఇంకా 8011 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు రెవిన్యూ అధికారులు ప్రాథమిక సమాచారం ఇచ్చారు. కొత్తకోట మున్సిపాలిటీలో ఆయా వార్డులో అ వార్డు ఇంచార్జ్ లు వేగవంతంగా సర్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఓటర్ ను కలిసి దగ్గర ఉండి నమోదు చేస్తున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పలు వార్డులో కాంగ్రెస్ నాయకులు కీలకంగా వ్యవరిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. అందుబాటులో లేని వారికి కూడా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ఆధారలను ఫోన్ పంపించుకొని దరఖాస్తును పూరిస్తున్నారు. అదేవిదంగా కొత్తకోట మున్సిపాలిటీలోని 2 వ వార్డులో అ వార్డు సర్ కార్యక్రమ ఇంచార్జ్ వెంకటేష్ ఓటర్లను కలిసి సర్ దరఖాస్తులను నింపి బియల్ఓ లకు అందజేస్తున్నారు.

## రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికల పంపిణీ



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి చెందాలని ఆలోచనతో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కొమురవెల్లి రైల్వే స్టేషన్ ఈనెల 26న ప్రారంభోత్సవం సందర్భంగా, మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ అధ్యక్షతన ఆహ్వానం పత్రికలను చేర్యాల పట్టణ కేంద్రంలో మున్నూరు కాపు అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ కు, యాదవ సంగం కుల పెద్దలైన అందే బీరయ్య, ఒగ్గు రాజు మరియు నరేష్, వైశ్య సంఘం కుల పెద్దలు గంప రాజు మరియు బచ్చు మురళి, సంతోష్, పద్మశాలి సంఘం నాయకులు సందీప్ మరియు వర్తక వాణిజ్య సంఘం పెద్దలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దులు, మరియు ఔషర్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజురాలో ఎస్ఐఆర్ పరిశీలన ఓటర్ల ప్రక్రియపై

# మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆరా...



**లోకేశ్వరం, జూలై 21 అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని రాజురా గ్రామంలో నిర్వహించిన ఓటర్ల సవరణ ప్రక్రియను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఓటర్ల సవరణ నమోదు ఎంతవరకు వచ్చిందనే విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. సర్పంచ్ శ్యామల గ్రామంలో ఇప్పటివరకు 97 శాతం ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తయిందని స్థానిక సర్పంచ్ శ్యామల, మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. మిగిలిన మూడు శాతాన్ని కూడా త్వరలోనే పూర్తి చేసి శతశాతం నమోదు సాధిస్తామని చెప్పారు.



కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్త గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ రత్నాకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు నరసన్న, ఆత్మ ఛైర్మన్ నర్సారెడ్డి, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గంగాధర్,మండల సర్పంచులు భుజంగ్‌రావు, రాజశేఖర్‌రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు పతాని భూమన్న,లోలం చిన్నయ్య,సీనియర్ నాయకులు గంగయ్య, సాయిరెడ్డి,రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసయ్య, శ్రీనివాస్,అనిల్,సాయి,ప్రసాద్,కలీం,రోహిత్, అరల మోహన్,కురుమ పెంటన్న,ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధ్యాయుడై విద్యార్థులకు అప్యాయ బోధన చేసిన మాజీ మంత్రి

### ఆసక్తిగా ఆలకించి సమాధానాలతో అబ్బురపరిచిన విద్యార్థులు

### ఉపాధ్యాయుడైన మాజీ మంత్రి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి మండలంలో అంజనగిరి గ్రామంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణను పరిశీలిస్తూ అంజనగిరి ప్రాథమిక పాఠశాలలో కాసేపు తరగతి గదిలో ఉపాధ్యాయుడై విద్యార్థులకు ప్రత్యేక బోధన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ప్రతిరోజు పరిశుభ్రంగా ఉండాలని శాకాహార తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో మేధాసంపత్తి పెరుగుతుందని అన్నారు శాకాహారంలో మాంసకృత్తులకు మించి ప్రోటీన్స్ ఉంటాయని అన్నారు. కూరగాయలు, ఆకుకూరలు పట్ల ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. కూరగాయల వినియోగం వల్ల లాభాలను నిరంజన్ రెడ్డి వివరిస్తూ నేను క్యారెట్ తినకపోవడం వల్ల కళ్ల అద్దాలు వచ్చాయని చమత్కరించారు. బోర్డు మీద నియోజకవర్గం, గ్రామాల, రాష్ట్ర పేర్లు వ్రాసి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రజలతో, విద్యార్థులతో నిరంజన్ రెడ్డి కలిసిపోవడం చూసిన గ్రామస్థులు నాయకులు, కార్యకర్తలు పదవి ఉన్నా లేకున్న ప్రజల పట్ల తన ఆతృతను చూపుతున్న నిరంజన్ రెడ్డి సేవాభావాన్ని కొనియాడారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలకు వచ్చి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మా యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా పారదర్శక ఓటర్ జాబితా బలోపిత ప్రజాస్వామ్యం పేరిట ప్రజలతో మమేకమవుతున్నరు. నియోజకవర్గ వ్యాప్తంగా"సర్"(ఓటర్ జాబితా సవరణ)లో ప్రజలు విధిగా పాల్గొనాలని అవగాహన కల్పిస్తూ చేస్తున్న పర్యటనలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నాగవరం.నరేష్, డేగ.మహేశ్వర్ రెడ్డి, చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## సార్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**కొమురవెల్లిఅక్షిత న్యూస్:** కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సార్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిఆకస్మికంగాసందర్శించి తనిఖీ చేశారు.కార్యక్రమం నిర్వహణ తీరునుక్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, బూత్ లెవెల్ఏజెంట్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుండి మినహాయించబడకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు,మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిదరఖాస్తులను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామశాఖఅధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, మండలనాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతిఅర్హుడిఓటుహక్కునుకాపాడేందుకుకృషిచేయాలనిసూచించారు.సార్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగాతీసుకొనిప్రజల్లోవిస్తృతఅవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారుఆకస్మిక తనిఖీసందర్భంగా కార్యక్రమం నిర్వహణపై సంతృప్తివ్యక్తంచేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఇదే ఉత్సాహంతో పార్టీనాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికికృషిచేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామశాఖఅధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ వేటుకు కూలిన 125 తాటిచెట్లు..

**ఉపాధి కోల్పోయిన 500 కల్లుగీత కుటుంబాలు**

**కల్లుగీత కార్మికులు వెంచర్ గేటు ఎదుట నిరహార దీక్ష**

**4వ రోజుకు చేరిన దీక్ష**

**చెట్టుకు లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్**






**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** రియాల్టర్ల వేటుకు వందలాది తాటి చెట్లు నేల కూలాయి. తాటి చెట్లనే ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్న సుమారు 500 కుటుంబాల గీత కార్మికులు వీధిన పడ్డారు. అకారణంగా ఎలాంటి అనుమతులు లేకుండా చెట్ల తొలగింపును నిరసిస్తూ కొంగరకలాన్ గ్రామంలో గీత కార్మికులు ఆందోళనకు దిగారు.

సదరు వెంచరు గేట్ ఎదుట నిరాహార దీక్షకు పూనుకున్నారు, దాంతో వారి నిరాహార దీక్ష 4వ రోజుకు చేరింది. చెట్టుకు (1,00,000/-) రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు గీత కార్మిక సంఘం జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు సంఘీభావం తెలిపారు.

సదరు రియాల్టరు వెంటనే గీత కార్మికులతో చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్, కొత్త అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ కొత్త యాదగిరి తదితరులు మాట్లాడుతూ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికులను పొట్టగొడుతూ చెట్ల తొలగింపు చేయడం అన్యాయమన్నారు

సుమారు 125 చెట్లను అకారణంగా తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రతి సంవత్సరానికి ఒక్కో చెట్టు (50,000/-) రూపాయలు ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు.

భూమి మాత్రమే రైతుదని అందులో పెరిగిన తాటి చెట్టుపై గీత కార్మికునికి హక్కు ఉంటుందని తెలిపారు, లేదంటే తాటి చెట్టు కింద ఉన్న నీడ వచ్చే భూమి కూడా గీత కార్మికునికి చెందుతుందన్నారు.

అలాంటి చెట్లను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తూ చెట్లను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు.

చట్టపరంగా కొనసాగుతున్న గీత కార్మిక సంఘం అనుమతి లేకుండా ఎలా చెట్లను తొలగిస్తారని ప్రశ్నించారు. అక్రమ మార్గంలో అనుమతులు ఉన్నాయని చెబుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా తాటి చెట్లు,ఈత వనాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

చెట్టుకు (1,00,000/-) రూపాయలు చొప్పున (కోటి 25 లక్షల రూపాయలు) (గీత, ఈత) కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అప్పటి వరకు ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు, దీక్ష చేపట్టిన గీత కార్మికులతో చర్చలు జరిపేందుకు దీక్షా శిబిరం వద్దకు సదరు వెంచరు డెవెలపర్స్ వచ్చారు. గౌడ సంఘం నాయకులతో చర్చలు జరిపారు.తాము 20 లక్షల వరకు నష్టపరిహారం కింద చెల్లిస్తామని రియాక్టర్ పేర్కొన్నారు అందుకు గౌడ సంఘం ప్రతినిధులు ససేమిరా అన్నారు.

చెట్టుకు లక్ష చొప్పున పరిహారం చెల్లించాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో చర్చలు విఫలమయ్యాయి, నేడు మరో సారి కూర్చొని మాట్లాడదామని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నీళ్ల రమేష్ గౌడ్, అరవింద గౌడ్, నీల ధనరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలరాజు గౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు శిగ వీరస్వామి గౌడ్, హరిదాసు గౌడ్, పురుషోత్తం గౌడ్, బలరాం గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విధిపై విజయం.. కన్నీటిపై డాక్టర్ కలల గెలుపు...

**చిన్ననాటే అమ్మానాన్నలు దూరం..**

**పేదరికం వెంటాడినా వెనకడుగు వేయని పట్టుదల...**

**నీట్‌లో 406 స్కోరుతో ఎంబీబీఎస్ సీటుకు చేరువైన లోకేశ్వరం ఆణిముత్యం తోకల ముత్తవ్వ**




**లోకేశ్వరం, జూలై 21 అక్షిత న్యూస్ :** నిర్మల్ లోకేశ్వరం మండలం కళ్లలో కన్నీళ్ల సుడిగుండం.. చుట్టూ అలుముకున్న నిరుపేదరికం.. పసి వయసులోనే అమ్మానాన్నలను పొట్టనబెట్టుకున్న విధి వెక్కిరింపులు! ఇవేవీ ఆ చిన్నారి సంకల్పాన్ని సడలించలేకపోయాయి. అనాథగా మిగిలినా అక్షరాన్నే ఆయుధంగా మలచుకుని విధిపై సమరశంఖం పూరించింది. గురుకులాల తోడ్పాటుతో చదివి, నీట్ (యుజీ) ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో డాక్టర్ సీటును దాదాపు ఖాయం చేసుకుంది నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన తోకల ముత్తవ్వ, బీసీ-ఏ కేటగిరీకి చెందిన తోకల దశరథ్, వసంత దంపతుల కుమార్తె ముత్తవ్వ జీవితం చిన్నప్పటి నుంచే కష్టాల సుడిగుండంలో చిక్కుకుంది. కేవలం రెండేళ్ల వయసులో తండ్రిని, పదేళ్ల వయసొచ్చేసరికి తల్లిని తీవ్ర అనారోగ్యంతో కోల్పోయింది. తీవ్ర విచారంలో ఉన్న ముత్తవ్వకు, ఆమె తమ్ముడు లక్ష్మణ్‌కు బాబాయిలు రాము, మోహన్, పిన్నిలు లావణ్య, లక్ష్మి, అత్తమామలు అండగా నిలిచారు. తమకున్నంతలోనే సొంత పిల్లల్లా సాకి పెద్ద చేశారు. లోకేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి వరకు చదివింది 4వ తరగతి తను బాబాయ్ పిన్ని వద్ద చేరి ఎడ్'బిడ్ పాఠశాలలో చదివింది అనంతరం ముత్తవ్వను, 5వ తరగతిలో ఖానాపూర్ బీసీ గురుకులంలో చేర్పించారు. పదో తరగతిలో అద్భుత మార్కులతో మెరవడంతో హైదరాబాద్ సరూర్‌నగర్ బీసీ గురుకుల సీవోఈ ఇంటర్‌లో ప్రవేశం లభించింది.ఇంటర్‌లో ఏకంగా 979 మార్కులతో టాపర్‌గా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించింది. బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ప్రత్యేక మార్గదర్శనంతో నీట్ రాసిన ముత్తవ్వ 406 స్కోరు (ఓబీసీ ర్యాంకు: 1,22,138) సాధించింది. రాష్ట్రస్థాయి కన్వీనర్ కోటాలో ఆమెకు ఎంబీబీఎస్ సీటు లభించడం ఖాయమని విద్యావర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

సకాలంలో వైద్యం అందక మా తల్లిదండ్రులు కన్నుమూశారు. ఆ బాధ ఎలాంటిదో స్వయంగా అనుభవించిన నాకు బాగా తెలుసు. భవిష్యత్తులో గైనకాలజిస్ట్‌గా మారి, నా లాంటి పేద మహిళలకు ఉచితంగా వైద్య సేవలందించడమే నా జీవిత ఆశయం.తోకల ముత్తవ్వ, అత్యంత కష్ట సమయాలను దాటుకుని వైద్య విద్య ముంగిటకు చేరిన ఈ నిరుపేద బాలిక ఉన్నత చదువుల ఖర్చుల నిమిత్తం ఉదార హృదయులైన దాతలు, ప్రభుత్వం ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనందించాలని ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు...

## బాలికల విద్యాభివృద్ధికి అందరి తోడ్పాటు అవసరం

**ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థినులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సత్కారం**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం మాత్రమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ విఐపి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తిలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పదో తరగతి తెలుగు మాధ్యమంలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా వ్యాప్తంగా 15 మంది విద్యార్థినులను ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు, మొక్కలతో సత్కరించారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో యాదయ్య, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, విఐపి వ్యవస్థాపకులు నాగేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ కర్ర కోత మిషన్‌పై అటవీ శాఖ ఫ్లయింగ్ స్కాడ్ ఆకస్మిక దాడులు

**టేకు కర్రపై తనిఖీ చేసిన అధికారులు**



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహేశ్వర కర్ర కోత మిషన్ పై వరంగల్ జోన్ అటవీ శాఖ ఫ్లయింగ్ స్కాడ్ బృందం ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు మంగళవారం చేశారు. ఆవరణలో ఉన్న కర్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ జోన్ ఎఫ్ఆర్ఓ మధుసూదన్ మాట్లాడుతూ పర్మిషన్ ఉన్న టేకు కర్రను, పర్మిషన్ లేని టేకు కర్రను వేరు చేసి లెక్కించామన్నారు. రికార్డుల్లో తేడా వస్తే ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు ఉంటాయని తెలిపారు. కర్ర కోత మిషన్ వద్ద రైతులు తెచ్చుకున్న వేప, తుమ్మ చెట్లు మినహా మిగతా కర్రలపై తప్పనిసరిగా అటవీ శాఖ పర్మిషన్ ఉండాలన్నారు. లేనిచో చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మహేశ్వర సా మిల్లు పై తీవ్రతను బట్టి పెనాల్టీ త్వరలో వేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సతీష్, ఎఫ్ఎస్ఓలు ఎండి మజీబ్, స్వప్న, బీట్ ఆఫీసర్ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన కొమ్మూరి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ) కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం చేర్యాల పట్టణంలో ని ఐదు, ఏడు వార్డులలో పర్యటించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సమగ్ర ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును కోల్పోకుండా చూడాలని బిఎల్ఎ లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మరియు నాయకులు, కార్యకర్తలు, తదితర పాల్గొన్నారు.

## రాజురాలో రూ.50 లక్షలతో శ్రీ రామాలయం టెండర్ అప్రూవల్ పత్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



**లోకేశ్వరం, జూలై 21 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో శ్రీ రామాలయం నిర్మించనున్నట్లు ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి,తెలిపారు. మంగళవారం రాజురా లో పర్యటించిన ఆయన, ఆలయ నిర్మాణానికి సంబంధించిన టెండర్ అప్రూవల్ ప్రతులను గ్రామస్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాదాయ శాఖ జ+ఖీ నిధుల నుంచి రూ. 40 లక్షలు, గ్రామస్థుల డిపాజిట్ కింద రూ. 10 లక్షలతో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలోనే ఒప్పందం (అగ్రిమెంట్) ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.టెండర్ ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్యామల,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్త గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసన్న,ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగాధర్,మండల సర్పంచులు భుజంగ్ రావు, రాజశేఖర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు పతాని భూమన్న,లోలం చిన్నయ్య, సీనియర్ నాయకులు సాయి రెడ్డి,గంగయ్య, రమేష్ గౌడ్,పూర్వ సర్పంచ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం నాడు గట్టిపల్లపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి 10 మంది బిఎల్ఎలకు నియమించబడిన 27 మంది సూపర్వైజర్లతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి సూపర్వైజర్ తమ పరిధిలోని బి ఎల్ ఎ మరియు బి ఎల్ ఓ లతో సమన్వయంతో పనిచేస్తూ,వార్డు పరిధిలోని ప్రతి ఓటరిని ప్రత్యక్షంగా కలవాలని సూచించారు.ఓటరు జాబితాలో పేర్లు,చిరునామాలు,ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి నియమించిన మిత్రులతో సమన్వయం చేసుకుని,ఆగస్టు 3వ తేదీలోపు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జిలు అయిల్ శ్రీనివాస్ గౌడ్ సంధ్యా రెడ్డి, జిల్లా నాయకులు,మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు సూపర్వైజర్స్,బిఎల్ఓ, బిఎల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** మారుమూల గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ప్రతి రైతు ఫామ్ పాండ్‌ల నిర్మాణానికి ముందుకు రావాలి అని కలెక్టర్ కోరినాడు.

మంగళవారం కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ గ్రామంలోని తాగునీటి వసతి, విద్యుత్, టెలికాం సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపితే వెంటనే నూతన బోరుబావి మంజూరు చేస్తామని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని, ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్‌లు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని రైతు ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను పరిశీలించి, ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రైతులతో పాటు కొత్తగా ముందుకు వస్తున్న రైతులను అభినందించారు. గ్రామంలో మరిన్ని ఫామ్ పాండ్‌లు ఏర్పాటయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.



అలాగే గ్రామంలో టెలికాం సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ శివాజీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకుల సేవలను వినియోగించుకోవాలి

### లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జీవన్ కుమార్

**వర్ధన్నపేట అక్షిత ప్రతినిధి:** మండలంలోని ల్యాబర్తి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం, వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జీవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండటంతో పాటు బ్యాంకులు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. బ్యాంకుల ద్వారా పొందే రుణాలను సకాలంలో చెల్లించి మంచి సిబిల్ స్కోర్‌ను కొనసాగించుకోవాలని సూచించారు. వ్యవసాయ రుణాలను సంవత్సరంలోపు రెన్యువల్ చేసుకోవడం ద్వారా లభించే ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు ఖాతాలకు కేవైసీ పూర్తి చేసుకోవడం, ఖాతాలకు నామినీని నమోదు చేసుకోవడం తప్పనిసరిగా చేయాలని వివరించారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్ మణికాంత్ మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రూ.20, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన రూ.436 పథకాల్లో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ఖాతాలకు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండటం ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ఏఎల్‌డీఎం రవి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ల్యాబర్తి మేనేజర్ ఉమామహేశ్వర్, వర్ధన్నపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు యాకూబ్ పాషా, శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ శారదా సోమూ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకర్, వార్డు సభ్యురాలు మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి చర్యలు తీసుకోవాలి

**సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సమీక్ష,**

**సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, జాతీయ రహదారులపై భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయడం, సుప్రీంకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలను ప్రతి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా రాష్ట్ర రోడ్లు, రవాణా మరియు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీలు), రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.

సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలను ప్రతి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా గతంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల వివరాలను, ప్రమాదాలకు ప్రధాన కారణాలను, అధిక ప్రమాద ప్రాంతాలు జరుగుతున్న ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) పైన సమీక్షించారు. ప్రమాదాలు ఎక్కువగా ఎక్కడ, ఏ కారణాలతో జరుగుతున్నాయనే అంశాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేస్తున్న జిల్లా రోడ్డు భద్రత కమిటీ మరింత పటిష్టంగా పనిచేసేలా చూడాలని, ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేపట్టాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని, రోడ్ల మరమ్మతులు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, డివైడర్లు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ వంటి భద్రతా చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,....... రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు సూచించిన అన్ని మార్గదర్శకాలను జిల్లాలో కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

ఇందులో భాగంగా జిల్లా అధికారులతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (చీనా×) అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం



నిర్వహించి, జిల్లాలోని జాతీయ రహదారుల పరిస్థితి, ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలు, హైవేలపై ఉన్న ధాబాలు, హోటళ్ల అనుమతులు, రహదారి భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాలు, హెచ్చరిక బోర్డులు, అంబులెన్స్ సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ ప్రతినెలా సమీక్ష సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతకు సంబంధించిన సుప్రీంకోర్టు ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడికి సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోఅదనపు కలెక్టర్ రెవిన్యూ చెన్నయ్య, ఆర్టీవో ఇమ్రాన్ అహ్మద్, ఇతర రవాణా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**పి ఓ, డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె, కల్పన...**




**భద్రాచలం అక్షిత న్యూస్:** మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని పి,ఓ, డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె, కల్పన ప్రభుత్వం డిమాండ్ చేశారు..

భద్రాచలం పట్టణంలో ప్రగతి శ్రీరామ మహిళా సంఘం పట్టణ కమిటీ సమావేశం ఆర్ శారద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనకు కె,కల్పన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. మహిళ రిజర్వేషన్ బిల్లు అమలు, రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈనెల 20 నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో జెలిమినేషన్ 2011 తో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దేశంలో మహిళ ల జనాభా సగభాగం ఉన్నప్పటికీ శాసనసభ, పార్లమెంటులో తగిన ప్రాధాన్యత లేకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఈ డిమాండ్లను స్పష్టమైన మద్దతు ప్రకటించి పార్లమెంటు సమావేశంలో తమ గలాన్ని వినిపించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 ఇస్తామని ప్రతి పేద మహిళలకు ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని వితంతు, వృద్ధులకు ,పెన్షన్ ఒంటరి, మహిళలకు పెన్షన్లు ,వికలాంగులకు పెన్షన్లు పెంచి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పసిపిల్లపై మైనర్ తీరని బాలికలపై హత్యలు, అత్యాచారాలు రోజు రోజుకి పెరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టే చర్యలు తీసుకోవాలని వాటి అన్నిటిపై ప్రగతిశీల మహిళా సంఘం పోరాడుతుందని మహిళల సమస్యలపై నిరంతరం పోరాడే మహిళా సంఘం లో సభ్యులుగా చేరి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ శారద మండల నాయకులు కే కుమారి, వన్నెల రవి కుమారి, ఐతం సత్యవతి, వరుస నాగరత్నం, గొట్టాల శాంతమ్మ, గొట్టాల రమణ దేవి, ఎస్ కే పిర్దోజ్ ,భక్తుల రాణి, టి రేవతి ్రాణూఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, కృష్ణకుమారి ఎండి నసీమా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జమదగ్ని మహాముని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 21:** పీర్జాదిగూడలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన జమదగ్ని మహాముని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం మంగళ వారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవితో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి జమదగ్ని మహాముని, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. అనంతరంవారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు బాలు రెడ్డి, కొల్తూరు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, విష్ణు గౌడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ నాయకులు అజీజ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం గట్టిపలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం ఎస్ఐఆర్,ఇన్చార్జ్ సంధ్యారెడ్డి ,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాములు, భగవాన్ రెడ్డి,అంజయ్య గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,రమేష్ యాదవ్,డేవిడ్,ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి,రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

## కామన్ కమ్యూనిటీ షెడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**దివ్యనగర్‌లో రూ.5 లక్షలతో నిర్మించిన కామన్ కమ్యూనిటీ షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని బీజేపీ శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ కాలనీలో రూ.5 లక్షల కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన కామన్ కమ్యూనిటీ షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యనగర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు . ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వినీష లక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, కౌన్సిలర్లు గంజి రాజు, రావులవార్ విఠల్, కూన శశాంక్, శ్రీరామోజీ నరేష్, బీజేపీ నాయకులు జుట్టు దినేష్, సాదం అరవింద్, చందు, ఈశ్వర్, ఆనంద్, ప్రజోత్, జమాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయం

**నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు**



**గుడిపల్లి, అక్షిత ప్రతినిధి:** ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు గుడిపల్లి మండలం జీ.భీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాయినిపాలెం గ్రామంలో నీటి సౌకర్యాలను పరిశీలించేందుకు గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ పల్లెటి సైదులు పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడమే మా ప్రధాన ధ్యేయం. గ్రామంలో నీటి కొరత లేకుండా చూడటం, లీకేజీలను వెంటనే మరమ్మత్తు చేయడము . ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే దుకు కృషి చేస్తాం అని తెలిపారు.గ్రామంలో ఉన్న నీటి పైప్ లైన్ల లీకేజీలను వెంటనే సరిచేయించి, భవిష్యత్తులో నీటి కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పెర సైదులు, కొప్పెర రవి, కొప్పెర మధు, నాశనబోయిన సత్యనారాయణ, కొప్పెర సత్తి, కొప్పెర మల్లయ్య, శ్రీరాములు, చెన్నయ్య, సంకబుడ్డి శ్రీను, కోటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పారదర్శకంగా నమోదు చేయించాలి

**రోజువారీగా నమోదవుతున్న డిజిటలైజేషన్ నివేదిక పరిశీలన**

**గ్రామాలలో పట్టణాలలో మందకోడిగా నడుస్తున్న ప్రాంతాలపై ఫోకస్ చేయాలి**

**ఏ ప్రాంతంలో ఉన్న బిఎల్ఏ -2 క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలి**

**జిల్లాలో ఎక్కడ ఓట్ చోర్ కు తావు లేకుండా సర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి**

**వనపర్తి డిసిసి చీఫ్, శివసేన రెడ్డి**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో నడుస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా సమర్థ వంతంగా, వేగవంతంగా పూర్తిచేయాలని బిఎల్ ఏ -2 లు, ఇన్చార్జిలు, మండల, పట్టణ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సర్ ప్రక్రియ పురోగతిపై రివ్యూ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఎప్పటికప్పుడు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జూమ్ కాల్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఏ -2, ఇన్చార్జిలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ మొదలైన నాటి నుంచి మండలాల గ్రామాల వారీగా నివేదికను పరిశీలిస్తూ.. కొన్ని గ్రామాలలో మందకోడిగా నడుస్తున్న బూత్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టి నడుచుకోవాలన్నారు. మిగిలిన సమయాన్ని గుర్తుపెట్టుకుని, గ్రామాలను మండలల్లో ఉంటూ పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే 100% పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, పట్టణాధ్యక్షులు కదిరే రాములు, ఇన్చార్జిలు, కోళ్ల వెంకటేష్, శరవంద, విజయలక్ష్మి, బి కృష్ణ, చంద్రమౌళి, పలువురు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు..

**రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్**




**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. మంగళ వారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి అదనపు కార్యదర్శి ఇలంబర్తి, శాంతి భద్రతల అధికారులు, రవాణా, రహదారి భవనాలు, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు, రవాణా, రహదారులు భవనాల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 52 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉందని, ప్రమాదాలు జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతినెల రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని, రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారిపై పెట్రోలింగ్, వాహనాలు, అంబులెన్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లారీ డ్రైవర్లకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని బిజెపి అపహస్యం చేస్తోంది..




**భద్రాచలం అక్షిత న్యూస్,:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుందని,నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నిన్న శాంతియుతంగా చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించిన లక్షలాది మంది విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసు బలగాలు అత్యంత పైశాచికంగా లాటి చార్జీ చేసి విద్యార్థులను గాయపరచడం అమానుషమని ఈ చర్యను ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ శాఖ కార్యదర్శిల సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ఫ్యాసిస్టు తరహా పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. గత నెల రోజులుగా నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోజ్ జనతా పార్టీ మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులపై, వారికి మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్ పై పోలీసులు దాడులు చేసి దీక్ష భగ్నం చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాదిమంది విద్యార్థులపై కేంద్ర బలగాలు, ఢిల్లీ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, లాటి చార్జీ చేసి అత్యంత పైశాచికంగా దాడులు చేసి గాయపరచడం హేయమైన చర్య అని అన్నారు. ఢిల్లీలో విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేసిందని పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందా కారత్ ఇతర ప్రజాసంఘాల నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని అన్నారు..ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి జాతీయ విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలని, నీట్ నీట్ పరీక్షా పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## 19వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం





**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల పట్టణంలోని 19వ వార్డు అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి ప్రారంభించారు. భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించిన ఆమె, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు పురపాలక సంఘం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ సీసీ రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో గత మున్సిపల్ పాలకవర్గం సమయంలో ఈ సమస్యను ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో రాజ్యసభ సభ్యుడు డి.దామోదర్ రావు ప్రత్యేక నిధుల నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అయితే, కొన్ని కారణాల వల్ల అప్పట్లో పనులు చేపట్టలేకపోయామని, ప్రస్తుతం రోడ్డు పొడవు పెరగడంతో అదనపు వ్యయం అవసరమైందని చెప్పారు. అందువల్ల మున్సిపల్ జనరల్ నిధుల నుంచి మరో రూ.3 లక్షలు కేటాయించి, మొత్తం రూ.9 లక్షల వ్యయంతో రహదారిని పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వార్డుల్లో రోడ్లు, మురుగు కాలువలు వంటి మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధే తమ పాలన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఖాదిర్ పాషా, కౌన్సిలర్ బొద్దుల శ్రీనివాస్, డి.ఈ. వాణి, ఏ.ఈ. నరసింహస్వామి, వార్డు పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.